## క్షుద్రపూజల కలకలం

కాసిపేట, జూన్ 12 : కాసిపేట మండల కేంద్రంలోని క్షుద్రపూజల కలకలం నెల కొన్నది. కాసిపేటలోని బన్న రాములు అనే వ్యక్తి ఇంటి ముందు గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో ఇంటి ముందు పూజా సామగ్రి పెట్టి ఉండడంతో ఇంటి వారు భయాందోళనకు గురయ్యారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించి నట్లు తెలిపారు. టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందుతున్నా, అవగాహన కార్యక్రమాలు పెడుతున్నా ఇలాంటి సంఘటనలు జర గడం బాధాకర విషయమని, దీనిపై గ్రామ స్తులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు తెలిపారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ ప్రహరీ నిర్మాణంపై వివాదం

కాసిపేట, జూన్ 12 : కాసిపేటలోని ముత్యంపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న పెద్దమ్మ తల్లి గుడి పహరీ నిర్మాణానికి సంబంధించి భూ వివాదం నెల కొన్నది. ప్రభుత్వ భూమిలో ఏజెన్సీ ప్రాంతంలో అధికంగా భూమిని ఆధీనం లోకి తీసుకొని గుడి చుట్టూ పహరీ నిర్మాణ పనులు చేపడుతున్నారని రెవెన్యూ అధికా రులకు ఫిర్యాదులు వెళ్లడంతో రెవెన్యూ అధి కారులు పనులను నిలిపి వేశారు. దీంతో గ్రామంలోని యాదవులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. వారితో రెవెన్యూ అధికా రులు, పోలీసులు చర్చించారు. ప్రస్తుతం పనులను నిలిపివేశారు. ఈ సమస్యను ఎమ్మెల్యే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకె ళ్తామని తెలిపారు.

## పేకాట స్థావరంపై దాడి

మందమర్రి, జూన్ 12: మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో ఒక ఇంట్లో పేకాడుతున్నారనే సమాచారంతో గురు వారం పోలీసులు దాడి చేశారు. పేకాడు తున్న ఐదుగురు వ్యక్తుల్లో ముగ్గురు పరారీ కాగా ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.9400 నగదుతో పాటు 3 మొబైల్ ఫోన్‌లను సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో సాగర్, నాగరాజులున్నా రని పరారైన వారిలో రవి, సంతోష్, సురేశ్ ఉన్నారని తెలిపారు. పేకాట స్థావరం పై దాడి చేసిన వారిలో ఏఎస్ఐ మాజీద్‌ఖాన్, కానిస్టేబుళ్లు రాకేశ్, మహేశ్, కృష్ణ, చిరం జీవి, శ్రీనివాస్ ఉన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

నస్పూర్, జూన్ 12 : తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్‌మెంట్ ద్వారా 2 బ్యాచ్ ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ అందించేందుకు నిరుద్యోగ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తు న్నట్లు టాస్క్ ఆర్‌సీ మేనేజర్ సాయికుమార్ తెలిపారు. 30 రోజుల పాటు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించడం జరు గుతుందన్నారు. 18 నుంచి 30 సంవత్స రాల మధ్య ఉండాలని, డిగ్రీ, డిప్లొమా, బీటెక్ పూర్తి చేసి ఉండాలన్నారు. ఈ నెల 15లోగా తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసు కోవాలని ఇతర వివరాలకు 9502786438 సంప్రదించాలన్నారు.

## కాసిపేట సెక్షన్ విద్యుత్ శాఖ నంబర్లు మార్పు

కాసిపేట, జూన్ 12 : కాసిపేట మండల విద్యుత్ శాఖ అధికారుల నంబర్లు మార్పు జరిగినట్లు విద్యుత్ శాఖ ఏఈ స్వర్ణలత తెలి పారు. ఈ మేరకు కాసిపేట సెక్షన్ విద్యుత్ శాఖ నూతన ఫోన్ నంబర్లను తెలిపారు. దేవాపూర్ లైన్‌మెన్ 8712484125, ధర్మా రావుపేట లైన్‌మెన్ 8712484126, కాసి పేట లైన్‌మెన్ 8712484127, కాసిపేట రూరల్ లైన్ ఇన్‌స్పెక్టర్ 8712484128, కాసిపేట టౌన్ లైన్ ఇన్‌స్పెక్టర్ 8712484129, కాసిపేట సబ్ ఇంజినీర్ 8712484130, కొండాపూర్ సబ్ స్టేషన్ 8712484131, ఏఈ 8712484132 నెంబర్లు మార్పు జరిగినట్లు తెలిపారు. విని యోగదారులు గమనించి ఈ నూతన విద్యుత్ శాఖ ఫోన్ నంబర్లలో విద్యుత్ శాఖ విషయాలపై సంప్రదించాలని సూచించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కన్నెపల్లి, జూన్ 12 : బెల్లంపల్లి 132కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శుక్ర వారం ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ రాజనర్సు తెలిపారు. భీమిని, జన్కాపూర్, కన్నెపల్లి, నాయకునిపేట, నెన్నెల, లక్ష్మీపూర్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

## 16న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

రెబ్బెన, జూన్ 12 : ఏఎన్ఎం పోస్టుల భర్తీ, పోస్టుల సంఖ్య పెంపు, పీఆర్సీ ఎరియర్స్, మే నెల వేతనం చెల్లించాలని కోరుతూ కమి షనర్ కార్యాలయం ఎదుట ఈ నెల 16న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐ టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ పిలుపునిచ్చారు. రెబ్బెన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ సుజిత్‌కు గురువారం విన తిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎం యూనియన్ (ఏఐటీ యూసీ) జిల్లా కార్యదర్శి ప్రమీల, సునీత, వనిత లతో పాటు పలువురు ఉన్నారు.

## నకిలీ పత్తి విత్తనాలపై అవగాహన

కాసిపేట, జూన్ 12 : కాసిపేట మండలంలోని పల్లంగూడ గ్రామంలో నకిలీ పత్తి విత్తనాలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి చల్ల ప్రభాకర్ రైతులకు పలు సూచనలు చేశారు. నకిలీ పత్తి విత్తనాలు కొనవద్దని, విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, అధీకృత డీలర్ షాప్ నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, ఎవరైనా నకిలీ విడి పత్తి విత్తనాలు అమ్మి నట్లయితే సమాచారం ఇవ్వాలన్నారు. పంటల మార్పిడిపై వివరించారు. రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం వరిపేటలో పత్తి పంట విత్తుతున్న చేనును సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తర ణాధికారులు శ్రీధర్, ప్రతిభ, రైతులు పాల్గొన్నారు.

## పంటల సాగు పై అవగాహన

కోటపల్లి, జూన్12 : వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా కోటపల్లి మండలంలోని దేవులవాడ, రాంపూర్ గ్రామాలలో రైతు లతో సమావేశం నిర్వహించారు. సాగులో ఎలాంటి ఇబ్బందులు కలిగినా, సందేహాలు తలెత్తిన వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని చెన్నూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో సాయికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ



విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందిస్తున్న మాజీ సర్పంచ్ గోపాల్‌రావు

సీసీసీ నస్పూర్, జూన్ 12: నస్పూర్‌లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మాజీ సర్పంచ్ రాచకొండ గోపాల్‌రావు దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పాఠశాలలో పేద విద్యార్థుల సహాయార్థం ఎలాంటి ఆటంకం కలు గకుండా పుస్తకాలు, కొత్త దుస్తులు అందించామన్నారు. ప్రభుత్వ పాఠశా లలో అనుభవం గల ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారని, ఫీజుల భారం లేకుండా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిం చాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయు రాలు జహారా బేగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలి

నస్పూర్, జూన్ 12 : మంచిర్యాల మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశా లల్లో విద్యా హక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, దివ్యాంగ పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమవేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మండల విద్యాశాఖ కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ తల్లిదండ్రులను దోచుకుంటున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యా హక్కు చట్టం అమలు చేయాలని కోరారు.

## చదువుతోనే సమాజంలో గుర్తింపు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

లక్షెట్టిపేట, జూన్ 12 : చదు వుతోనే సమాజంలో గుర్తింపు అని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. గురువారం పట్ట ణంలో నూతనంగా నిర్మిం చిన ప్రభుత్వ ఉన్నత పాఠ శాల, కళాశాలలను కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్‌తో కలిసి ప్రారం భించారు. తాను చదువుకున్న ఈ పాఠశాల నూతన భవన నిర్మాణం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. మండల, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ ను శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖధికారి యాదయ్య, తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎస్టీ ఫైనాన్స్ కార్పొరే షన్ చైర్మన్ తిరుపతి,ఆర్‌జీ పీఆర్ ఎస్ గడ్డం త్రిమూర్తి, ఎంఈవో శైలజ, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్, ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్లా నాగ భూషణం, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రామగిరి భానేశ్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి బియ్యాల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి సేవా పురస్కారం అందజేత

మంచిర్యాలటౌన్, జూన్ 12: వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల10న హైదరాబాద్ రవీంద్రభా రతిలో జరిగిన కార్యక్రమంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్‌కు సామాజిక సేవా స్ఫూర్తి పురస్కారం అవార్డు అందజేశారు. 25 సంవత్సరాల నుంచి మాల మహానాడులో కొనసా గుతూ పేదవారికి తన వంతుగా సహాయం చేస్తూ సామాజిక కార్యక్రమాల్లో నిర్విరామంగా పని చేస్తున్న సుధీర్‌ను ఎంపిక చేశారు. సుధీర్‌ను మాల మహానాడు సభ్యులు, మిత్రులు, స్వచ్ఛంద సంఘాలు, అభిమానులు అభి నందించారు.


## విద్యారంగ సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

నస్పూర్, జూన్ 12 : రాష్ట్రంలో విద్యా రంగ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి అభినవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురుకులాలు, హాస్టళ్లకు సొంత భవ నాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో నిర్వహిస్తుండగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్కాలర్‌షిప్ , ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో నిరుపేద విద్యార్థులు సతమతమవుతున్నార న్నారు. వెంటనే విద్యారంగ సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించా లని, లేకుంటే ఆందోళనలు చేస్తామన్నారు.

## రాజ్యాధికారం కోసం బీసీలంతా ఏకం కావాలి

మంచిర్యాల (ఏసీసీ), జూన్ 12: ఆర్థిక , సామాజిక చైతన్యంతోపాటు రాజ్యాధికారం దిశగా బీసీ కులాలు సంఘటితంగా ముందుకు రావాలని బీసీ కులాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. గురువారం జిల్లాకేంద్రంలో జరి గిన ఓబీసీ పోరుబాట పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంలో ప్రతినిధులు మాట్లా డుతూ.. ఈనెల 14న ఐఏఎస్ పరికిపండ్ల నరహరి రచించిన ఓబీసీ పోరు బాట పుస్తకావిష్కరణ సదస్సు హైదరాబాద్ లో నిర్వహించనున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేశ్ గౌడ్, బండవరపు జగన్, కర్రె లచ్చన్న, నీలి శ్రీనివాస్, రంగు రాజేశం, గుమ్ముల శ్రీనివాస్, వెంకటయ్య తదితరులు హాజరయ్యారు.

## సింగరేణి పురోభివృద్ధికి తోడ్పాటు అందించాలి



ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న వారితో జీఎం విజయభాస్కర్‌రెడ్డి

రెబ్బెన, జూన్ 12: సింగరేణిలో కొత్తగా చేరుతున్న ఉద్యోగులు సంస్థ పురో భివృద్ధికి తోడ్పాటు అందించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్క ర్‌రెడ్డి సూచించారు. గోలేటిలోని జీఎం కార్యాలయంలో గురువారం మెడి కల్ ఇన్వాలిడేట్ అయిన ముగ్గురు ఉద్యోగుల వారసులకు ఉద్యోగ నియ మక పత్రాలు అందించారు. విధులకు గైర్హాజరు కాకుండా పనిచేస్తూ సంస్థ, కుటుంబ ఉన్నతికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ గోలేటి బ్రాంచి ఆర్గనైజింగ్ కార్యదర్శి జగ్గయ్య, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు మచ్చగిరి నరేందర్, ఏరియా ఎస్వోటూజీఎం రాజ మల్లు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కు మార్‌బెహరా, సీనియర్ పీవో శ్రీనివాస్ లతో పాటు పలువురు ఉన్నారు.



మందమర్రి ఫిల్టర్‌బెడ్‌లో బెలూన్‌లతో విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు



జైపూర్‌లో విద్యార్థుల తల్లిదండ్రులకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఉపాధ్యాయులు

# మోగిన బడి గంట

- పాఠశాలలు పునః ప్రారంభం
- విద్యార్థులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు



దండేపల్లి వెల్గనూర్‌లో విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు



కాగజ్‌నగర్‌లో దుస్తులు, పుస్తకాలు అందించిన ఎంఈవో ప్రభాకర్

నమస్తే నెట్‌వర్క్, జూన్ 12 : వేసవి సెల వులు ముగియడంతో మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు గురువారం పునఃప్రా రంభమయ్యాయి. మొదటి రోజు పాఠశాల లకు విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు, సిబ్బంది పుష్పాలు అందించి స్వాగతం పలికారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటుగా రెండుజతల దుస్తులను ప్రధానోపాధ్యా యులు అందజేశారు. వెల్గనూర్ జన్కా పూర్, కన్నెపల్లి, కోటపల్లి, జైపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలో పుష్పగు చ్ఛాలు అందించి చప్పట్లతో స్వాగతం పలి కారు. తొలిరోజు కావడంతో చాలా చోట్ల విద్యార్థుల సంఖ్య తక్కువగానే కనిపిం చింది. నెన్నెల మండలంలోని పలు పాఠశా లల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం పనులు పూర్తి చేయలేదు. మూత్రశాలలు, కిచెన్ షెడ్ల పనులు నిలిచిపోయాయి. కౌటాల మండలం మొత్తంపేట్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాత కన్నెపల్లిలో మూతపడ్డ ప్రభుత్వ పాఠశాలను గురు వారం ఎంఈవో హనుమంతు పునఃప్రారం భించారు. కాగజ్‌నగర్ మండలంలోని వల్ల కొండలో రెండేళ్ల క్రితం మూతపడ్డ ప్రభుత్వ పాఠశాలను మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యుడు సత్యనారాయణ ప్రారంభించారు.

# సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



దరఖాస్తుల ప్రక్రియ పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, జూన్ 12: భూసమస్యల పరి ష్కారం దిశగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరి ష్కరిస్తామని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును తహసీల్దార్ దిలీప్ కుమార్‌తో కలిసి సందర్శించి దరఖా స్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖా స్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థా యిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధి కారుల సమన్వయంతో చర్యలు తీసుకోవా లని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ దవాఖానలోని మార్చురీ గది నిర్మాణ పనులను పరిశీలిం చారు. త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలికల వసతిగృహం, మైనార్టీ, జిల్లా పరిషత్ బాలికల ఉర్దూ ఉన్నత పాఠశాలను సంద ర్శించారు. స్టోర్ రూమ్, వంటశాల, గదు లను పరిశీలించి అధికారులకు పలు సూచ నలు చేశారు. ఆయన వెంట అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖనిజాల ఉత్పత్తి రంగంలో సింగరేణి తొలి అడుగు

శ్రీరాంపూర్, జూన్ 12 :సింగరేణి సంస్థ కీలక ఖనిజాల రంగంలోకి అడుగుపెడుతున్న నేప థ్యంలో భువనేశ్వర్‌లో గురువారం ప్రముఖ పరిశోధన సంస్థ సీఎస్ఐఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్) దాని అనుబంధ సంస్థ అయిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీతో ఒక ఉమ్మడి ప్రయోజన అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. సింగరేణి కీలక ఖనిజాల రంగంలోకి ప్రవేశించడానికి ఇది తొలిమెట్టుగా భావిస్తున్నారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో నీతి అయోగ్ సభ్యులు, డీఆర్ డీఓ మాజీ డైరెక్టర్ జనరల్, పద్మ భూషణ్ వీకే సారస్వత్ సమక్షంలో జరిగిన ఒప్పంద సమా వేశంలో సింగరేణి సంస్థ చైర్మన్ ఎండీ ఎన్ బలరామ్, సీఎస్ఐఆర్, ఐఎంఎంటీ డైరెక్టర్ డాక్టర్ రామానుజ్ నారాయణ్ ఇరు సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో కొన్నింటిలో రేర్ ఎర్త్ ఎలి మెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించబ డిందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి విద్యుత్ ఉత్పత్తి సందర్భంగా విడుదల అయ్యే ఫ్లైయాష్‌లో కూడా వీటిని కనుగొన్నట్లు తెలిపారు. మణుగూరుకు సమీ పంలోని దుర్గం గుట్ట బ్లాకులో సగటున 266.21 పీపీఎం స్థాయిలో రేర్ ఎర్త్ ఎలి మెంట్స్ ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు శాంపిల్స్ ద్వారా నిర్ధారించా రని తెలిపారు. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ తన వద్ద లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలి మెంట్స్ నుండి కీలక ఖనిజాల ఉత్పత్తికి నిర్ణ యించినట్లు తెలిపారు. సీఎస్ఐఆర్, ఐఎం ఎంటీ డైరెక్టర్ రామానుజ్ నారాయణ్ మాట్లా డుతూ సింగరేణితో కుదిరిన ఈ ఒప్పందం ఒక గొప్ప లక్ష్య సాధనకు శ్రీకారం అని పేర్కొ న్నారు. ఒప్పంద పత్రాలపై సీఎస్ఐఆర్, ఐఎం ఎంటి చీఫ్ సైంటిస్ట్, హై అండ్ ఎలక్ట్రో మెట లర్జీ శాఖ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్, సింగరేణి సంస్థ నుండి జనరల్ మేనేజర్ ఎక్స్ప్లోరేషన్ బీ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ బీడీ అండ్ ఎస్పీ వీ రామదాసు సంతకాలు చేశారు.

## ముగిసిన కరాటే శిక్షణ

రెబ్బెన, జూన్ 12: రెబ్బెన మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో మూడు నెలల నుంచి జరిగిన డ్రాగన్ కుంగ్ ఫూ ఆధ్వ ర్యంలో నిర్వహించిన వేసవి ఉచిత శిక్షణ ముగిసినట్లు డ్రాగన్ కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్టర్ చాపిడి కుమార్ తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు.

## క్వార్టర్ కేటాయించాలి

శ్రీరాంపూర్, జూన్ 12 : శ్రీరాంపూర్ ఏరియా బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ నిర్వాహణకు క్వార్టర్ కేటాంచాలని కోరుతు బీసీ లైజన్ ఆఫీసర్, ఎస్వోటూజీఎం సత్యనా రాయణ, అసోసియేషన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు శ్రీనిఆవస్, కార్యదర్శులు బరుపాటి మారుతి, బద్రి బుచ్చయ్యలు గురువారం జీఎం శ్రీనివా స్‌ను కలిసి వినతి పత్రం అందించారు. శ్రీరాం పూర్ ఏరియాలో బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసి యేషన్ బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తామని చెప్పారు. బీసీ లైజన్ ఆఫీ సర్లను నియమించిందని చెప్పారు. శ్రీరాం పూర్, నస్పూర్ ఏరియాలో అసోసియేషన్‌కు క్వార్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## సర్వీసురోడ్డు కబ్జాపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



ఇందారం రాజీవ్‌రహదారి ఫ్లైఓవర్ పక్కన సర్వీసురోడ్డుపై నిర్మిస్తున్న కట్టడాలు

జైపూర్, జూన్ 12: మండలంలోని ఇందారం రాజీవ్‌రహదారిపై సింగరేణి వారు ఫ్లైఓవర్ నిర్మించగా దాని పక్కన రామారావుపేట, ఇందారం రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు సర్వీసురోడ్డు కోసం దారి వదిలివేశారు. ఈ దారికి రోడ్డు వేయకుండా ఆర్‌అండ్‌బీ వారు దాటవే స్తుండగా దానిపై రైతులు హైకోర్టుకు వెళ్లారు. ఈ వివాదం నడుస్తుండగానే రాజీవ్‌రహదారి పక్కన గల ఓ పెట్రోల్ పంపు యజమాని సర్వీసురోడ్డును కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విష యంగా స్థానిక తహసీల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా తహసీల్దార్ వనజారెడ్డి విచారణ చేపట్టారు. అయిన వారు కట్ట డాలు ఆపకపోవడంతో తాజాగా రైతులు గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. రైతులు వ్యవ సాయ భూములకు వెళ్లే దారిని కబ్జా చేయడంపై విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.


## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి



బాల కార్మిక నిర్మూలన పై అవగాహన కల్పిస్తున్న డోంగ్రి.ప్రవీణ్ కుమార్

వాంకిడి, జూన్ 12: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డోంగ్రి. ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం వాంకిడి మండలంలోని మండల ప్రాథ మిక ఉన్నత పాఠశాల, అర్జుగూడలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్ర మంలో మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ,అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తామని, బాలల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని మంచి విద్యను పొందాలని సూచించారు. అనంతరం జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయ కర్త బీ.శారద మాట్లాడుతూ 18 సంవత్సరాల్లోపు బాలలను పనుల్లో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని, బాల కార్మిక నిర్మూలన వ్యవస్థకు అందరూ కృషి చేయాలని, బాలలందరూ బడిలోనే ఉండాలని, బాలలేవరినీ పనులకు పంప వద్దని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మ బాయి, పంచాయతీ కార్యదర్శి శివ,అంగ న్వాడీ సూపర్ వైజర్లు కుమారి, లత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సంధ్యారాణి, జిల్లామహిళా సాధికారత కేంద్రం సిబ్బంది రాణి, సాగర్, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్ వైజర్ పీతాంబర్, అంగన్వాడీ టీచర్లు సారిక, లలిత తదిత రులు పాల్గొన్నారు.

## ఎడారి ఓడ..ఇంటి బాట..



తాళ్ల పేట నుంచి రాజస్థాన్‌కు తిరుగుపయనమవుతున్న ఒంటెలు

దండేపల్లి, జూన్12: ఎడారి ప్రాంతం ఆకలి తీర్చుకోవడానికి వలస వచ్చిన ఒంటెలు వేసవి కాలం ముగియడంతో ఇంటిబాట పట్టాయి. రాజస్థాన్‌లోని భుజ్ ప్రాంతం నుంచి దాదాపు 100 కుటుంబాలు ఉపాధికోసం రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు వలస వచ్చాయి. వేసవిలో రాజస్థాన్‌లో పశుగ్రా సానికి కొరత ఉండడంతో ఒంటెలతో పాటు గొర్రెలను వెంటబెట్టుకొని ఇక్కడికి కాలినడకన వస్తారు. ఇక్కడి ప్రాంతాల్లో గొర్రెలు, ఒంటెలతో మంద పెట్టినందుకు రైతులిచ్చే పశుగ్రాసం, డబ్బులతో భుజ్ వాసులు మార్చి, ఏప్రిల్, మే నెలలతో పాటు జూన్ మొదటి వారం ఇక్కడే గడి పేస్తారు. వర్షాలు కురుస్తుండడంతో భుజ్ వాసులు ఇంటి బాట పట్టారు. ఈ దృశ్యా లను గురువారం దండేపల్లి మండలం లోని తాళ్లపేట వద్ద 'నమస్తే' తన కెమె రాలో బంధించింది.

## గిరిజనుల సంక్షేమానికి జన జాతీయ ఉత్కర్ష గ్రామ అభియాన్

ఆసిఫాబాద్ టౌన్, జూన్ 12: గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన జాతీయ ఉత్కర్ష గ్రామ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంక టేశ్‌ధోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్ లో గిరిజన సంక్షేమ, విద్యుత్, వ్యవసాయ, వైద్య, విద్య, గ్రామీణాభివృద్ధి, పశుసంవ ర్థక, సంక్షేమ, పౌరసరఫరాల, పంచాయితీ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో 102 గిరిజన గ్రామాలలో శిబిరాలు నిర్వహించి దరఖా స్తులు స్వీకరించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ఫలాలు అందే విధంగా అధికారులకు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, విద్యుత్ ఎస్. ఈ. శేషారావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, ఈ – డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్, జిల్లా పశుసంవర్ధక అధికారి సురేశ్, జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబ శివరావు, మిషన్ భగీరథ ఈ ఈ సిద్ధిక్, సంబంధిత శాఖల అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

సిర్పూర్(యూ),జూన్ 12 : రైతులు దళారులను నమ్మకొని మోస పోవద్దని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజరు శైలేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పంట రుణాల కోసం దరఖాస్తు విధానంపై అవగాహన కల్పించారు. పంట రుణాలు ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలి పారు. పాత బకాయిలు చెల్లించలేని స్థితిలో ఉన్న రైతులను వారు టార్గెట్ చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నట్లు తమకు సమా చారం ఉందన్నారు. రైతులు ఇలాంటి వారిని నమ్మవద్దని ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా బ్యాంకుకు వచ్చి తమను అడిగి తెలుసుకోవాలన్నారు.

## మత్తు పదార్థాల నివారణపై వ్యాసరచన పోటీలు

కాగజ్‌నగర్, జూన్ 12: కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాల నివారణ, వాటితో వచేచ అనర్థాలపై గురువారం వ్యాసరచన, వ్యక్తిత్వం, పెయింటింగ్ పోటీలను నిర్వ హించారు. మత్తు పదార్థాలతో వచ్చే దుష్ఫలితాలపై ప్రిన్సిపాల్ కే శ్రీదేవి వివరించారు. వాటికి యువత దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవేందర్, డాక్టర్ వెంక టేశం, డాక్టర్ కష్ణవేణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వికసిత కృషి సంకల్ప అభియాన్‌తో మేలు

కాగజ్‌నగర్, జూన్ 12: కేంద్ర చేపట్టిన వికసిత కృషి సంకల్ప అభి యాన్ కార్యక్రమంతో రైతులకు మేలు జరుగుతుందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. కాగజ్‌నగర్ మండ లంలోని వంజీరి రైతు వేదికలో గురువారం వికసిత కృషి సంకల్ప అభియాన్ ముగింపు ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఆధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు చేరవేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కోట శివకృష్ణ మాట్లా డుతూ అభ్యున్నతికి వ్యవసాయంలో వస్తున్న ఆధునిక సాంకే తికతను ఎరువుల వాడకం, భూసార పరిరక్షణ, తదితరం అంశా లపై వివరించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఏఈవో శైలేష్, సృజన, ధనుకా, రైతులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించండి

రెబ్బెన, జూన్ 12: నాణ్యమైన విద్య కోసం విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు జిల్లా అకా డమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్ సూచించారు. రెబ్బెన మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో గల మండల పరి షత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యా యులకు జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను విని యోగించుకోవాలని సూచించారు. రెబ్బెన ఎంఈవో మెకార్తి వెంక టేశ్వర్ మాట్లాడుతూ ప్రతి రోజూ పిల్లలను బడికి పంపించి, హోంవర్క్ తప్పనిసరిగా చేయించాలని తల్లిదండ్రులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వర్, కాంప్లెక్స్ హెచ్ఎం విజయరాణి, హెచ్ఎం లావణ్య, ఉపాధ్యాయుడు సాయికుమార్, గ్రామ సమైక్య అధ్యక్షురాలు శ్రీదేవి, మాజీ వీవో చైర్మన్ అమృత లతో పాటు పలువురు ఉన్నారు.

## 16 ఇంటర్ స్పాట్ కౌన్సెలింగ్

ఆసిఫాబాద్ టౌన్, జూన్12 : ఇంటర్ మొదటి సంవత్సరం 2025–26 విద్యాసంవత్సరం లో మిగిలిన సీట్లకు ఈ నెల 16న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు స్థానిక గిరిజన గురుకుల కళా శాల ప్రిన్సిపాల్ కారం భద్రయ్య గురువారం తెలిపారు. ప్రిన్సి పాల్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర గురు కులం (పి టి జీ )లో ఖాళీల భర్తీకి నిర్వహించనున్న కౌన్సెలింగ్ కు విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఉదయం 10 గంటల హాజరు కావాలన్నారు. గురుకులాల్లో అందిస్తున్న ప్రభుత్వ సద్వి నియోగం చేసుకోవాలన్నారు.

## కార్మికుల హక్కుల కోసం కృషి చేయాలి



మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్

రెబ్బెన, జూన్ 12: కార్మికుల హక్కుల కోసం కృషి చేయడంతో పాటు ఐఎన్‌టీయూసీ యూనియన్ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్, కేంద్ర కమిటి డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు సంగెం ప్రకాశ్‌రావు, అందే వీరస్వామి అన్నారు. ఏరియా లోని గోలేటి లో గల ఐఎన్ టీయూసీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఏరియా లోని ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కార్మికుల కోసం యూనియన్ సెక్రటరి జన రల్ జనక్‌ప్రసాద్ పెర్క్స్‌పైన ఇన్‌కామ్‌టాక్స్, కార్మికులు స్వంత ఇంటి పథకం కోసం కృషి చేయటంతో పాటు డిస్పెన్సరీ నుంచి డైరెక్ట్‌గా కార్పొరేట్ దవాఖానకు రెఫర్ చేయడం , ప్రమాదం సంబ వించినప్పుడు కోటిఇరవై లక్షల రూపాయలు కార్మికుడికి అందేవి ధంగా, కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా ఇప్పించినట్లు తెలి పారు. ఈ సమావేశంలో ఏరియా కార్యదర్శి బూర శ్రీనివాస్, సోకాల శ్రీనివాస్, మాసాడి నారాయణ, ఖైరగూడ పిట్ కార్యదర్శి భాస్కరచారి, సీహెచ్‌పీ పిట్ కార్యదర్శి రవికుమార్, నాయకులు మిట్టపల్లి కుమార్, రామ్మోహన్, వామన్, అడే శ్రీనివాస్ లతో పాటు పలువురు ఉన్నారు.

## భూనిర్వాసితుల వినతి

రెబ్బెన, జూన్ 12: సింగరేణి గోలేటి ఓపెన్‌కాస్ట్‌లో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి 60 లక్షల రూపాయలతో పాటు కుటుంబం లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, డీసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్‌రావుకు గురువారం రైతులు వినతిపత్రాలు అందించినట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు ఉన్నారు.